





T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | శనివారం 17 -05-2025 | సంపుటి : 01 సంచిక :159 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla





# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి

**హైదరాబాద్, మే16 (ఆకాంక్ష ):** వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు

మిగతాది 2 లో...

## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

**అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం**
**ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం**
**మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక**
**భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి**



**భుజ్, మే16 (ఆకాంక్ష):** దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు.

మిగతాది 2 లో...

## ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

**మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం**

**తాజా కేటాయింపులపై సన్నాహాలు?**




**న్యూఢిల్లీ, మే16 (ఆకాంక్ష):** భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు

మిగతాది 2 లో...

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

- తెలంగాణలో కాంగరెస్ కమిషన్ సర్కార్
- ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కెటిఆర్
- తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ



**హైదరాబాద్, మే16 (ఆకాంక్ష):** వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు

మిగతాది 2 లో...

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

**ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర**

**హైదరాబాద్, మే16 (ఆకాంక్ష):** భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని



మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత

మిగతాది 2 లో...

## వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

**సిరిసిల్లలో భూభారతిపై అవగాహన ■ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

**సిరిసిల్ల, మే16 (ఆకాంక్ష):** వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం



నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని

మిగతాది 2 లో...

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు**



**కాళేశ్వరం, మే16 (ఆకాంక్ష):** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారే అప్పజేప్పారు. భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు- చేశారు. గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం

మిగతాది 2 లో...

## కమిషన్లతో నడిచింది కెసిఆర్ ప్రభుత్వమే

**అధికారం పోవడంతో దిక్కుతోచని కెటిఆర్ - మండిపడ్డ మంత్రి సీతక్క**

**హైదరాబాద్, మే16 (ఆకాంక్ష):** కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని మంత్రి సీతక్క ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడని ఆమె మండిపడ్డారు. శుక్రవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ.. చెల్లి కవిత రేపో మాపో రాజీనామా చేస్తదని



మిగతాది 2 లో...

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

**రాష్ట్రం దివాళా తీసిందన్నా...పట్టించుకోని భట్టి**
**ఇద్దరి మధ్యా తారాస్తాయిలో విభేదాలు**
**బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, మే16 (ఆకాంక్ష):** మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం



రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ

మిగతాది 2 లో...

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు- పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నాన మాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్ధమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. -టె-ంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.



## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం



యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ.. సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025..2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

## కమిషన్లతో నడిచింది కెసిఆర్ ప్రభుత్వమే

మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుందని అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ కమిషన్ల ప్రభుత్వం అన్నారు. కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క ఆరోపించారు. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది. ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కు ముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తు కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్యశ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గంలో3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఎ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పె-÷-టటొ-దని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని సీతక్క చెప్పుకొచ్చారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్



చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సీటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# ఫర్టిలైజర్ డీలర్లతో వ్యవసాయ అధికారులు సమావేశం



**ఆకాంక్ష,మే16, (పెద్దపల్లి ప్రతినిధి):** చిగురుమామిడి మండలంలో రైతు వేదిక ప్రాంగణంలో విత్తన, పురుగుమందులు ఎరువుల డీలర్లుతో సమావేశం ఏర్పాటు చేసి మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు మాట్లాడుత రాబోయే వాన కాలమునకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు, గడ్డి మందులు రసాయనిక ఎరువులైనటువంటి యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులను సరిపడా స్టాక్స్ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని సరుకులకు సంబంధించి కంపెనీ నుంచి బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నందు పొందుపరచాలన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులు, గడ్డి మందులు అవసరం మేరకే జాగ్రత్తగా విక్రయించాలని హెచ్చరించారు.రైతులకు విధిగా కొనుగోలు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అంతే కాకుండా కాలం చెల్లిన ఎరువులను, పురుగు మందులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని,అలాగే రైతులు కచ్చితంగా లైసెన్స్ కల్గిన డీలర్స్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి, తప్పనిసరిగా బిల్లు తీసుకొని పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలి. విత్తన రకాలను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా కంపెనీ తో ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**నాగారం, తుంగతుర్తి మే 16(ఆకాంక్ష ప్రతినిధి):** నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో నమస్తే తెలంగాణ పత్రిక విలేకరి కన్నెబోయిన శ్రవణ్ కుమార్తె ఇటీవల మరణించడంతో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అదేవిధంగా నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు బిల్లా సత్తిరెడ్డి మాతృమూర్తి బిల్లా లక్ష్మినర్సమ్మ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్ , కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, యానాల నర్సింహారెడ్డి, ఈరేటి అంజి, తరాల అంజి, మంచినీళ్ల మహేందర్, కూరం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**మే 16 కొమురం భీమ్ అసిఫాబాద్, (ఆకాంక్ష ప్రతినిధి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని సి హెచ్ సి ఆసుపత్రి కాగజ్ నగర్, సీర్పూర్ టీ, బెజ్జుర్, తిర్యాణి, వాంకిడి, జైనూర్ లలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించి,ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని కోరుతూ డిసిహెచ్ఎస్ చెన్నకేశవరావు కాగజ్ నగర్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని అన్నారు. అడిగినప్పుడల్లా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్న రే తప్ప వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. అలాగే గత సంవత్సర కాలం నుంచి కార్మికులకు ఈపీఎఫ్ కట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ లేదా ఏజెన్సీ లపై బ్లాక్లిస్టులో పెట్టాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# టెలిఫోన్ కాలనీలో "టీ స్టాల్"ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోటకూర అజయ్ యాదవ్,పోగుల నర్సింహారెడ్డి,కొత్త కిషోర్ గౌడ్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి,ఆకాంక్ష:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో టీ స్టాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు దానగళ్ళ యాదగిరి పాల్గొని టీ స్టాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.నిరుద్యోగులు స్వయం ఉపాధి మార్గాలను అన్వేషిస్తూ తాము ఎంచుకున్న రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# డీఆర్డీఏ ద్వారా ఇంటర్ కార్పొరేట్ ఉచిత విద్య.

## డిఆర్డీఏ లో ఎంపికైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులు అర్హులు.

- ప్రభుత్వ విభాగంలో చదివిన విద్యార్థులకే అవకాశం.
- అర్హులకు అన్ని ఉచితమే..
- వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్.

**ఇబ్రహీంపట్నం, మే 16, (ఆకాంక్ష ప్రతినిధి):** డిఆర్డీఏ ద్వారా 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ కార్పొరేట్ ఉచిత విద్యను అందిస్తున్నామని వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాదారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కాలేజీలో బాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని వాసవి జూనియర్ కళాశాల డిఆర్డీఏ లో ఎంపికయ్యామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల, కేజీబీవి హాస్టల్ లో, ప్రభుత్వ హాస్టల్స్ పది పాసైన విద్యార్థులు



సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

### అర్హులు వీరే...

ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ హాస్టల్, గురుకుల హాస్టల్స్, కేజీబీవీ హాస్టల్లో చదివిన పదవ తరగతి విద్యార్థులు వారు మాత్రమే అర్హులు. పది పాసైన 2025-26 సంవత్సరానికి సంబందించిన జీపీఏ 7.0 గ్రేడ్ పైగా 400 మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసి గ్రూపులో మాత్రమే ప్రవేశం కొరకు అవకాశం ఉందన్నారు.

### దరఖాస్తు చేసుకునే విధానం..

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఇపాస్.సీజీజీ.జీవోవి.ఇన్ (www.Epass.cgg.gov.in) వెబ్ సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవాల్సిన వారిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులు అర్హులని తెలిపారు. డిఆర్డీఏ లో ఎంపికైన విద్యార్థులకు ఎలాంటి ఫీజు చెల్లించవలసిన అవుసరం లేదన్నారు. వీరికి కాలేజీ, హాస్టల్ వసతి కూడా ఉచితమని, బాలికలకు, బాలురకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. కులం, ఆదాయం, ఆధార్ కార్డు, బొనపైడ్ సర్టిఫికెట్ 4 నుంచి 10 తరగతి వరకు, ఎస్సెస్సీ నెట్ మెమో, పాస్ పోటోలు, విద్యార్థి తల్లి డ్వాక్రా గ్రూప్ లో సభ్యురాలు ఐతే వివరాలు, జత చేయాలని అన్నారు. ఒకవేళ నేరుగా కాలేజీ కి వచ్చి అడ్మిషన్ తీసుకోవచ్చు లేదా ఇంటర్ నెట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులు ఈనెల 17 తేదీ నుంచి 31 వరకు చేసుకోవచ్చున్నారు. పూర్తి వివరాల కోసం వాసవి జూనియర్ కళాశాల, ఇబ్రహీంపట్నం ఫోన్ నెంబర్ 8333911999 సంప్రదించవచ్చున్నారు.

### వాసవి జూనియర్ కాలేజీలోని గ్రూప్ లు.


ఎంపీసీ (ఈఏ సెట్), బైపిసి (ఈఏ ఎంసెట్), నీట్, సీఈసీ, (బ్యాంక్ కోచింగ్, కానిస్టేబుల్ కోచింగ్) హెచ్ఈసి గ్రూపులు ఉన్నాయి. ఇవే కాకుండా ఒకేషనల్ కోర్సులు ఎంపీ.హెచ్. డబ్ల్యూ (ఎఫ్), సీఎస్ఈ, ఎంఎల్ టి, ఇటి, ఫిజియోథెరపీ, ఫార్మా టెక్నాలజీ, ఎల్ఎం, డిటి అందుబాటులో ఉన్నాయని కాలేజీ యాజమాన్యం సూచించింది.



# మహా యజ్ఞంలా సాగిన ధాన్యం సేకరణ.

## యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో సాగైన వరి ధాన్యం. ■ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, మే 16, (ఆకాంక్ష ప్రతినిధి):** యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగయ్యిందని, ధాన్యం సేకరణ ఒక మహా యజ్ఞంలా సాగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ లతో కలిసి యాసంగి ధాన్యం సేకరణపై మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సాగు అయిందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం సేకరణను మహాయజ్ఞంలా భావిస్తూ, రైతుల నుండి ప్రభుత్వం పెద్ద ఎత్తున మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. సన్నాలకు బోనస్ సైతం చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 60.14 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా




నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలను సేకరించడం జరిగిందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో పోలిస్తే ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం సేకరణ జరుపుతున్నామని తెలిపారు. 2022-23 యాసంగిలో 25 .35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగగా, 2023 -24 లో 32 .93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళు జరిగాయన్నారు. ఈ ఏడాది యాసంగికి సంబంధించి ఇప్పటికే 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెస్తున్నందున కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని అన్నారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఇంటర్మీడియట్ గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసి పోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తుగానే రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. మరో రెండు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యవేక్షణ జరపాలని, నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ మంజూరీలు తెలపాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోగస్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన జరపాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ పిడి శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డీఎస్ఓ, సివిల్ సప్లైస్ డీ.ఎం. గోపికృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏ.డీ మహ్మద్ రియాజోద్దిన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సెల్ టవర్ సిగ్నల్స్ రాక ఇబ్బందులు.

## సతమతమవుతున్న వినియోగదారులు.

## మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్.



**మాడుగుల, మే 16, (ఆకాంక్ష):** సెల్ టవర్ల సిగ్నల్స్ రాక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాడుగుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బి.ఎస్.ఎన్ఎల్, జియో సెల్ నెట్వర్క్ సిగ్నల్స్ లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సెల్ ఫోన్ వాడకం లేనిదే ప్రపంచమే లేదని, ప్రైవేటు నెట్వర్క్ లతో పోటీలకు ధీటుగా నడుపుతున్న పోటీ ప్రపంచంలో బీఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ నెట్వర్క్, వినియోగదారులకు నెట్వర్క్ సిగ్నల్స్ అందించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికారులు ప్రజల వినియోగదారుల ఇబ్బందులపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు.. గతంలో మండల కేంద్రములో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండేవారన్నారు. అప్పట్లో సమస్యలు విన్నవించేవారమని తెలిపారు. ఆ కార్యాలయాన్ని ఎత్తివేసినప్పటి నుంచి ఇవే సమస్యలు తలెత్తుతున్నాయన్నారు తిరిగి బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రైవేటు నెట్వర్క్ ల ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తీర్చాలని సంబదిత అధికారులను కోరారు.

# గొర్రెల కాపరులకు శిక్షణ కార్యక్రమం..




**పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నియోజక వర్గ స్థాయి గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక అమర్చంద్ కళ్యాణ్ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల గొర్రెల కాపరులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పశువర్ధక శాఖ ఐ కార్ డైరెక్టర్ బర్ బుద్దే తో కలిసి మాట్లాడుతూ... యాదవులు అంటే నమ్మకం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. గొల్ల కురుమలు ఐక్యతగా ఉండి సంఘటితంగా ఉండాలన్నారు. యాదవుల ఉన్నతికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు శాస్త్రవే త్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శంకర్ గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించవలసిన మెలుకోవలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెలకు మెడిసిన్ కిట్టు తో పాటు గొర్రెల కాప రులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్ గంటరాములు యాదవ్, సుల్తానాబాద్






# పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ సుందరీమణులు.

**ఆకాంక్ష, మే 16, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:** ఏడు శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓబృందం శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం గం 5 లకు మహబూబ్ నగర్ చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత, సంస్కృతిని, ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. ముందుగా శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు. ఆ తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ లను తిలకించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసిన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్.

ప్రపంచ ప్రఖ్యాత మిస్ వరల్డ్ 2025 (72వ ఎడిషన్) కాంపిటీషన్ లో సుందరీమణులు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పిల్లలమర్రి మహావృక్షాన్ని తిలంచడానికి వచ్చిన సుందరీమణులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీసు శాఖ వారి కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి. జానకి, ఐపీఎస్ స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని, సుందరీమణుల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసే విధంగా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా సిబ్బంది విస్తృత మోహరింపు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో “నానో” కాలేజీ అనుమతి లేకుండా క్లాసులు

## ఎన్ఎస్ యుఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుద్దు ప్రణయ్

- పట్టించుకోని విద్యాశాఖ అధికారి
- అదుపు లేని ఫీజులు ఆందోళనలో తల్లిదండ్రులు



**ఆకాంక్ష,మే 16 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ కొత్వాల్ గూడలో ఉన్న “నానో జూనియర్ కాలేజీ” అనుమతులు లేకుండా అనుకున్నట్లుగా క్లాసులు యదేచ్ఛగా మొదలుపెట్టింది. కానీ, ఈ కాలేజీకి ఒక ప్రత్యేకత ఉంది: “అనుమతి లేకపోయినా, ఫీజులు మాత్రం “హై-టెక్” లేవల్ గా వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ కాలేజీ అనుమతి పొందలేదు, కానీ ఫీజుల పట్ల మాత్రం పకడ్బందీగా ముందుకు సాగుతుంది. ప్రైవేట్ జూనియర్ కాలేజీలు , అనుమతి లేకుండా కాలేజీ మరియు హాస్టల్ ఏర్పాటు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాలగూడా నానో జూనియర్ కాలేజ్ అనుమతులు లేకున్నా అడ్మిషన్లు స్వీకరణ ప్రక్రియ యదేచ్ఛగా కొనసాగుతుంది. కళాశాల యాజమాన్యం తన ఇష్టారాజ్యంలో వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. కానీ కళాశాల యాజమాన్యం చేస్తున్న మోసాలను బోర్డ్ హాఫ్ ఇంటర్మీడియట్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కళాశాల యాజమాన్యం ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తుందని ఆరోపణలు ఉన్నాయి. మాదాపూర్ లో ఉన్న నానో జూనియర్ కాలేజ్ కి అనుమతి తీసుకొని శంషాబాద్ లో కాలేజీ నడపడం విడురంగా ఉందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. శంషాబాద్ నానో జూనియర్ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థుల కు మాదాపూర్ లో ఉన్న నానో కాలేజ్ నుండి హల్టికెట్స్ ఇవ్వడం, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్య ఒక వ్యాపారంగా మారింది. తల్లిదండ్రులు కి ఉన్న బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ఈ కారణంగా నానో జూనియర్ కళాశాల యాజమాన్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. ఈ నానో జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీ విషయం లో విద్యాశాఖ అధికారులు తక్షణమే సంధించి ఈ కాలేజ్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కళాశాల యాజమాన్యం ప్రధానంగా ప్రభుత్వ అనుమతి లేకుండా కాలేజీ నిర్వహిస్తుంది. శంషాబాద్ కొత్వాలగూడా లో నానో జూనియర్ కాలేజ్ ప్రభుత్వ అనుమతి లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఇది ప్రజలకు మోసపోయే వారి మధ్య నిజమైన విద్యతో సంబంధం లేకుండా నడుస్తున్నది. ఈ కాలేజ్ అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. కళాశాల దయనీయమైన విద్యావసతులతో కొనసాగుతుంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


### అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

అదుపు లేని ఫీజులతో మోసగిస్తున్న యాజమాన్యంపైఅధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యుఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుద్దు ప్రణయ్ డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా కళాశాల కొనసాగిస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.



# సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారానికి హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నా

## ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యల పరిష్కారానికి బాధితులు హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జాతీయ ఉపాధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడెట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్ల పై ఉద్యోగం చేసిన వారిని రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక ఎలాంటి ఉపాధి మార్గం లేక కార్మికుల పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారి కుటుంబాల పోషణకు భారంగా మారిందన్నారు. గతంలో మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఈనాటికీ మారుపేర్ల సమస్యను పరిష్కరించ లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమల, ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,%+ాదీఖూ (×ఖీఖ%) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, మారుపేర్ల బాధిత సంఘం నాయకులు ఓం ప్రకాష్, తిరుమల శ్రీనివాస్, రామిల్ల సందీప్, పల్లె సంతోష్, బాబు లతో పాటు 100 మంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఫైనాన్స్ ముఖ్య కార్యదర్శి గా “సందీప్ కుమార్ సుల్తానియా”

## శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాపోలు రాములు



**మేడిపల్లి,ఆకాంక్ష:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫైనాన్స్ ముఖ్య కార్యదర్శి గా సందీప్ కుమార్ సుల్తానియా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు,ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు సందీప్ కుమార్ సుల్తానియా ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కాలం పూర్తి




**ఆకాంక్ష, మే 16(యాచారం):** జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ అంజలీదేవి,జ్యోతి టీచర్ ఆధ్వర్యంలో మాల్ గ్రామపంచాయతీకి చెందిన 80 మంది మహిళలకు టైలరింగ్ మరియు ఎంబ్రాయిడింగ్ గత మూడు నెలలుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ అంజలి దేవి మాట్లాడుతూ... అడిగిన వెంటనే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నటువంటి మాల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్,మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ మాకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ ....80 మంది మహిళలకు శుక్రవారం శిక్షణ పూర్తి చేసుకొని మాల్ గ్రామపంచాయతీకి చెందిన గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొన్న మహిళలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచి చిన్నోళ్ల పద్మజ జహంగీర్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు దేరంగుల ఈశ్వర్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సపావత్ కిషన్ నాయక్, ఆధ్వర్యంలో ఈ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.

# బోధన, బోధనేతర సిబ్బంది కోసం దరఖాస్తుల ఆహ్వానం

**రెబ్బెన,మే 16(,ఆకాంక్ష):** బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని సింగరేణి స్కూల్ లో (ఆడ్ హక్ ) తాత్కాలిక ప్రాతిపాధికన ఈ క్రింది బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కోసం స్థానికంగా ఉండే అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికార ప్రతినిధి (పాఠశాల కరస్పాండెంట్) రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి మాత్రమే ఒప్పంద ప్రాతి ప్రాధికన సిబ్బంది పనిచేయాల్సి ఉంటుందన్నారు. సబ్జెక్టు, పోస్ట్ లు గణితం, సామాన్య శాస్త్రం, తెలుగు,సాంఘీక శాస్త్రం ,ఇంగ్లీష్, జూనియర్అసిస్టెంట్, కంప్యూటర్ శిక్షకులు, క్లాస్ నాలుగు ఉద్యోగి, ఆసక్తి ఉన్న వారు తేదీ మే 25 న సాయంత్రం 5 గంటల లోపు గోలేటి లోని సింగరేణి స్కూల్ లో దరఖాస్తులు అందజేయగలరు. 5 గంటల తర్వాత ర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ పూర్తి చేసినవారికి, ఇంతకు ముందు సింగరేణి గరేణి స్కూల్ లో పనిచేసిన అనుభవం ఉన్న వారికి స్థానికంగా ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈ డబ్ల్యూ సి, దివ్యాంగులకు వయస్సు అకాడమిక్ ఎడ్యుకేషన్ మార్కులలో మినహాయింపు కలదు. కానీ ఎంపిక కమిటీ వేసే మార్కులలో మినహాయింపులు ఉండవు.

# జిల్లా కార్యాలయంలో పెన్షన్ అదాలత్, జి.పి.ఎఫ్, అకౌంట్ సమావేశం.




**రంగారెడ్డి జిల్లా, మే 16, (ఆకాంక్ష ప్రతినిధి):** పెన్షన్ అదాలత్, జి.పి.ఎఫ్, అకౌంట్ కు సంభందించిన విషయాలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా కలెక్టర్. సి నారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎం.ఎస్. చందా పండిట్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ ఎ. సోనార్కర్, జిల్లా ఖజానా అధికారి బి. పద్మావతి, జిల్లా రెవిన్యూ అధికారి టి. ఎల్. సంగీత, డిటిఏ డిప్యూటీ డైరెక్టర్ రాజు, సంభందిత అధికారులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో 27 శాఖలకు సంభందించిన 93 పెన్షన్ పెండింగ్ దరఖాస్తులు, 39 మంది పెన్షనర్లు, జిపిఎఫ్ చందా దారులు రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. వారి యొక్క సూచనల మేరకు సంభందిత అధికారులతో చర్చించి వాటిపై సలహాలు, సూచనలు అందజేశారు. ఈ దరఖాస్తులను త్వరగా అకౌంటెంట్ జనరల్, తెలంగాణ, హైదరాబాద్ కు సమర్పించాలని సూచించారు. ఈ విషయంపై వర్క్ షాప్ నిర్వహించారు.

# నేడు విద్యుత్ కు అంతరాయము



**రెబ్బెన, మే 16,(ఆకాంక్ష):** ఒబ్బెన మండల లోని విద్యుత్ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా జక్కుల్లపల్లి, కిస్టాపూర్, రంగాపూర్, కొమ్మురవెల్లి, నారాయణపూర్ గ్రామలాలో విద్యుత్ అంతరాయము ఏర్పడను. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి.

## చిలుకనగర్లో "తిరంగా యాత్ర"




**ఉప్పల్,ఆకాంక్ష:** పెహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాష్టీకానికి బదులుగా భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో త్రివిధ దళాల శౌర్య పరాక్రమంతో "ఆపరేషన్ సిందూర్" ద్వారా పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలు,సైనిక,వైమానిక స్థావరాలను,దెబ్బతీసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయే విధంగా భారత్ పూర్తి ఆధిపత్యాన్ని చాటింది.ఈ నేపథ్యంలో త్రివిధ దళాల గౌరవార్థం,ప్రధాని నరేంద్ర మోదీజీ సమర్ధ నాయకత్వాన్ని గౌరవిస్తూ చిలుకనగర్లోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో తీరంగ ర్యాలిలో అన్ని పార్టీలనాయకులు,కార్యకర్తలు, యువకులు సుమారు 200 మంది వరకు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పెహల్గాం ఘటనలో దేశంలోని అనేక రాష్ట్రాల నుండి విహార యాత్రకు వెళ్లిన మన దేశ పౌరులను వారి కుటుంబ సభ్యుల ముందు మతం పేరు అడిగి మరి మన ఆడపడుచుల నుదుటి సింధూరాన్ని చెరిపివేసిన ముస్కరులపై ప్రతికారాన్ని ఆపరేషన్ సింధూర్ పేరుతో ఒక మిలిటరీ యాక్షన్ తీసుకొని పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను, సైనిక స్థావరాలను,వైమానిక స్థావరాలను వారి రాడారు వ్యవస్థని ధ్వంసం చేసి పాకిస్తాన్ కి ఒక గుణపాఠాన్ని నేర్పించిన ఘనత మన త్రివిధ దళాలకు దక్కుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్,జల్లి మోహన్, బూరుగుల రమేష్,పలుగుల యాదగిరి,గుడి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అశోక్,జ్ఞానేశ్వర్ సంఘీ స్వామి యాదవ్,తెలంగాణ సంపత్, పాల్వంచ విట్ఠల్, సకినాల ప్రసాద్, ఆకిటి బాల్రెడ్డి,ఓర్స్ శేఖర్,బోడ విద్యాసాగర్, శామీర్పేట చంద్రయ్య, రామరాజు యాదవ్, పుప్పాల వెంకటేష్, చాతరాసి సిద్ధ రాజు, మాధవ రెడ్డి గారి శ్రీనివాసరెడ్డి, రామచందర్, దర్గ కృష్ణ, జెర్రిపోతుల కిషన్, వాసు, సబ్బని సతీష్, మరియు పుర ప్రముఖులు, రాంచర్ల బలరాం,భవానందం,నరేందర్ రెడ్డి, అడ్వకేట్ బాల్ మల్లేష్, సకినాల చందు, బెజగం శ్రీనివాస్,పాము రాజేష్, లక్ష్మణ్, యవజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు



**ఆకాంక్ష,మే 16 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని బిజేఎంసి కమీషనర్ బి. శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు వన్ డే వన్ థీమ్ కార్యక్రమం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని కాళీమందిర్ జంక్షన్ నుండి ఆర్మీ పబ్లిక్ స్కూల్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ప్రదాన రహదారి పై స్వీపింగ్ పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ...... బి జె ఎం సి పరిధిలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు జరగాలన్నారు. ఎప్పటి చెత్త ఇప్పుడే తొలగించాలని ఆయన శానిటేషన్ సిబ్బంది ఆదేశించారు. తడి పొడి చెత్తను వేరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించాలి.



**ఆకాంక్ష, మే 16, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవంతరాలకు తాగులేకుండా సాఫీగా జరగాలన్నారు. జిల్లాలో కనీవిని ఎరగని రీతిలో ఈసారి 1.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అంచనా ఉందన్నారు. ఇప్పటికే 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. మరో 88 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 15, మే 20224 లో జిల్లా మొత్తంలో 2, 109 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రూ. 5.65 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. ఈసారి ఇప్పటికే 50,834 ధాన్యం సేకరించి రూ. 55.89 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి జాతరలో హాజరైన బిజెపి నాయకులు.



**వికారాబాద్, మే 16, (ఆకాంక్ష):** మర్పల్లి మండలంలోని వీర్లపల్లి గ్రామంలో జరుగుతున్న జాతరకు వికారాబాద్ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు శ్రీధర్ రెడ్డి, సంజీవులు, శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అనుభవం లేని దేప భాస్కర్ రెడ్డి అభివృద్ధి ప్రదాత సబితా రెడ్డిని విమర్శించడమా..?



**మహేశ్వరం, మే 16, (ఆకాంక్ష ప్రతినిధి):** ప్రజల ఓటు ద్వారా గెలిచిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే నైతిక అర్హత రాజకీయ అనుభవం లేని దేప భాస్కర్ రెడ్డి కి లేదని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మి నరసింహ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల. అరవింద్ శర్మ విమర్శించారు. మహేశ్వరం మండల కేంద్రంలో వారు విలేఖరుల సమావేశంలో అవగాహన లేకుండా జల్ పల్లి మున్సిపాలిటీలో మాట్లాడిన దేప. భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. రాజకీయ అవగాహన లోపంతో మాట్లాడి అభాసు పాలయ్యారని ఎద్దేవా చేశారు. జల్పల్లి మున్సిపాలిటీతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్లతో మహేశ్వరము నియోజకవర్గ రూపురేఖలు మార్చిన ఘనత మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో చేసిన అభివృద్ధిపై కరపత్రాలు పంచామని, మీవద్ద లేకపోతే మళ్ళీ పంపిస్తామని చూసి తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల గురించి ప్రత్యేకంగా మాట్లాడటంలో సిగ్గు అనిపించలేదా అని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆ పథకం పెట్టిందే బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. 380 చెక్కులకే పెద్ద గొప్పగా మాట్లాడావు, అదే వేదికలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచామని చెప్పారు. కావాలంటే బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకో అని సవాల్ విసిరారు. మా సబితారెడ్డిని పదే పదే రాజీనామా చేయమని అడిగే హక్కు నీ కెక్కడిదని, నీవు ప్రజల ఓటుతో ఏనాడైనా స్థాయిలో గెలిచావా అని ప్రశ్నించారు. ఇదే విషయం సీఎం రేవంత్ రెడ్డికి చెప్పి ఆయనను రాజీనామా చేయిస్తావా అని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు తో ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేసి మహేశ్వరంను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. స్థాయి లేని రాజకీయంలో అత్యుత్సాహం చూపిస్తా అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని, సబితా ఇంద్రారెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు తగిన గుణపాఠం చెప్తాం బిడ్డా అని హెచ్చరించారు. ఖబడ్దార్ దేప భాస్కర్ రెడ్డి మరోసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలలో 420 హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారు తప్ప, గత ప్రభుత్వంపై, సబితా ఇంద్రారెడ్డి పై ఆరోపణలు తగిన గుణపాఠం చెప్తామని ఆరోపించారు. ఈ సమావేశంలో మహేశ్వరం మండల పిఏసిఎస్ చైర్మన్ మంచ పాండు, మహేశ్వరం మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు మునగపాటి నవీన్, మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండల పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్, నాయకులు కటికల మహేందర్, మిద్దింటి సిద్ధులు, గాజుల శ్రీశైలం, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా?

- ఉద్యమకారుడు, పేద ప్రజల పెన్నిది ఈటెల జోలికి వస్తే ఖబర్దార్..
- ముదిరాజ్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ..



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** పేదల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే వ్యక్తిగతంగా ముదిరాజ్ కులంపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని ముదిరాజ్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి పార్లమెంట్ ప్రాంతంలో పేదల ఇల్లు ప్రభుత్వం అన్యాయంగా కూల్చుతుందని పేదలు.. ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లిన క్రమంలో వారికి అన్యాయం చేయొద్దని పేదలకు అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పై వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని తెలంగాణ ముదిరాజ్ లోకం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గానీ ప్రభుత్వాన్ని గాని పేదల పక్షాన ప్రజా సమస్యలను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారని ప్రభుత్వంలో ఉన్నవారు ప్రభుత్వ పార్టీ నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని, అలా కాకుండా మమ్మల్ని ఎవరూ ప్రశ్నించవద్దు అనే విధంగా ఉద్యమకారుడు ముదిరాజుల ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆశా పెన్నిధి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేద ప్రజల పక్షాన మాట్లాడితే.. వ్యక్తిగత దూషణలతో పాటు కులం పేరు తీసి ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిపక్షాలను ప్రజలను భాగస్వామ్యులు చేయాలి కానీ ప్రశ్నించే వారిపై వ్యక్తిగతంగా దాడులకు దిగడం సరికాదని అన్నారు. ముదిరాజ్ కులానికి రాష్ట్రంలో సముచిత న్యాయం జరగకుండా అడ్డుకుంటున్న బడా కులస్తులు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ.. మా కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే ఈటెల రాజేందర్ నీ సంగతి చూస్తామని రౌడీలా మాట్లాడడం నీ స్థాయికి తగదని అలాంటి పరిస్థితి వస్తే ముదిరాజులు ఏకమైతే నీవు ఎక్కడ ఉంటావో గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ముదిరాజు లోకానికి ఎంపీ ఈటల రాజేందర్ కి భేషరతు గా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఈటెల రాజేందర్ ఆదేశిస్తే ముదిరాజులు ఎక్కడికక్కడ మిమ్మల్ని, మీ పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్, అప్ప రాజు ప్రభాకర్ ముదిరాజ్, గైక్వాడి రజనీకాంత్ ముదిరాజ్, బొజ్జ రాజనర్సు ముదిరాజ్, పిల్లి సంపత్ ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, గొడుగు రవికుమార్ ముదిరాజ్, కన్నెబోయిన మహేందర్ ముదిరాజ్, తాళ్ల శ్యామ్ ముదిరాజ్, మంద రాజేష్ ముదిరాజ్, సుద్దాల సాయి చరణ్ ముదిరాజ్, మబ్బు వంశీ ముదిరాజ్, నీలం కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వాలు ఈనాటికీ మారుపేర్ల సమస్యను పరిష్కరించ లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమల, ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,%+ూదీఖూ (×ఖీఖ%) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, మారుపేర్ల బాధిత సంఘం నాయకులు ఓం ప్రకాష్, తిరుమల శ్రీనివాస్, రామిల్ల సందీప్, పల్లె సంతోష్, బాబు లతో పాటు 100 మంది పాల్గొన్నారు.

# వైశాఖ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్ధి

**మంథని టౌన్ (ఆకాంక్ష న్యూస్) :** వైశాఖ మాసం శుక్లపక్షం లో శుక్రవారం రోజున వచ్చిన సంకష్ట చతుర్థి ఎంతో ప్రసిద్ధిగాంచినది. సరస్వతి నదిలో వచ్చే పుష్కరాల సందర్భంగా సంకష్టహర చతుర్థి దీక్ష తీసుకునేవారు ఈ రోజున చతుర్థి ఉపవాస దీక్ష స్వీకరిస్తారు. జీవితంలో ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించడానికి విఘ్నేశ్వరుని అనుగ్రహం ఎంతో ప్రధానమైనది. ఇబ్బందులు, కష్టాలు, సమస్యలు ఉంటే ఈ సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేస్తే ఆ సమస్యలన్నీ తొలిగిపోవడానికి ఇది శుభదినం. ఈ వ్రతాన్ని కృష్ణపక్షంలో ఉండే చవితి రోజున మొదలు పెట్టాలి. సంధ్యా సమయానికి చవితి తిథి ఉంటుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి సంకష్టహర చతుర్థి. ఈ రోజున వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు నైవేద్యంగా పెట్టి గరికతో సంకష్టహర వినాయకా అని స్మరిస్తూ పూజించాలి. ఈ విధంగా 21 నెలల పాటు ఈ వ్రతాన్ని చేస్తే సంకటాలన్నీ తొలగిపోతాయని శాస్త్రం చెబుతోంది. సంకష్ట హర చతుర్థి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సంకటాలు తొలగించే సంకటహర చతుర్థి దీక్షతో భక్తులు పునీతులు అవుతున్నారు. ప్రతి నెలలో ఒకసారి వచ్చే సంకటహర చతుర్థి పర్వదినం రోజున మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులు రాత్రి 10.06 గంటలకు చంద్రోదయం అనంతరం భోజనం చేస్తారు. ప్రాచీన కాలంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా గణపతి మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్టలో కొలువుతీరి ఉన్నారు. సంకటహర చతుర్థి పర్వదినం రోజున శ్రీ విఘ్నేశ్వర స్వామి కి 121 మోదకుడు సమర్పించడం అలాగే దూర్వాలు సమర్పించడం ఎంతో శ్రేయస్కరమని భక్తుల విశ్వాసం. నిత్యం ఎందరో భక్తులు ఆలయంలో మహా గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పలు రకాల పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పల్లి రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్లు , పిఎంఎవై , రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో శుక్రవారం ఆయా ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికే ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూరేలా వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లలో పూడిక తో నిండిన కాలువల వివరాలు , మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఎలక్ట్రానిక్ చిప్ ఆధారిత పాస్‌పోర్టులు




**హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ పాస్‌పోర్ట్ దరఖాస్తుదారులకు శుభవార్త. త్వరలోనే ఎలక్ట్రానిక్ చిప్ ఆధారిత పాస్‌పోర్టులతో విమానాల్లో ప్రయాణించవచ్చు. (E Chip based Passports) విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సూచనలతో హైదరాబాద్‌లో 'ఈ–చిప్ పాస్‌పోర్ట్' జారీని ప్రారంభించేందుకు తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్పీవో) అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది. 12 నగరాల్లో చేపట్టనున్న పైలట్ ప్రాజెక్ట్‌లో హైదరాబాద్‌ను కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంచుకున్నది. చెన్నై, నాగ్‌పూర్, భువనేశ్వర్, జమ్ము, గోవా, సిమ్లా, రాయ్‌పూర్, అమృత్‌సర్, జైపూర్, సూరత్, రాంచీలో కూడా 'ఈ–చిప్ పాస్‌పోర్ట్' జారీని ప్రారంభించనున్నారు. కాగా, కొత్త ఈ–చిప్ ఆధారిత పాస్‌పోర్ట్ ప్రస్తుత పాస్‌పోర్ట్‌ను పోలి ఉంటుంది. అయితే అత్యంత అధునాతన భద్రతా వ్యవస్థతో కూడిన చిప్‌ను కలిగి ఉంటుంది. దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు ఈ చిప్‌లో నిక్షిప్తమై ఉంటాయి. బయోమెట్రిక్ డేటా, డిజిటల్ సైన్‌తో సహా పలు ప్రత్యేకతలు ఇందులో ఉంటాయి. దీంతో ఎయిర్‌పోర్టుల్లో సులువుగా ప్రయాణికుడి వివరాలు తెలుసుకోవచ్చు. దేశంతోపాటు విదేశాల్లోని అన్ని రాయబార కార్యాలయాలు ఈ–పాస్‌పోర్ట్ ప్రాజెక్టుతో అనుసంధానమవుతాయి. అమెరికా, బ్రిటన్‌లోని భారత రాయబార కార్యాలయాల్లో ఇది ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. మరోవైపు నాసిక్‌లోని ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్‌లో ఈ–పాస్‌పోర్ట్‌ను తయారు చేసి ముద్రిస్తారు. ఆర్ఎఫ్ఐడీ చిప్, యాంటెన్నా కవర్‌లో నిక్షిప్తమై ఉంటాయి. బంగారు రంగు చిహ్నం కింద ఎలక్ట్రానిక్ పాస్ట్‌పోర్ట్‌గా పేర్కొంటారు. ఈ–చిప్ పాస్‌పోర్ట్‌ను ట్యాంపరింగ్ చేయడానికి వీలులేదు. ఎవరైనా చిప్‌ను ట్యాంపరింగ్ చేయడానికి ప్రయత్నిస్తే పాస్‌పోర్ట్ సేవా వ్యవస్థకు హెచ్చరిక అందుతుంది. దీంతో పాస్‌పోర్ట్ దుర్వినియోగాన్ని అడ్డుకోవచ్చు. కాగా, సాధారణ పాస్‌పోర్ట్ జారీకి వారం నుంచి పది రోజులు పడుతుంది. అయితే కొత్త ఈ–చిప్ పాస్‌పోర్ట్ కేవలం ఏడు రోజుల్లో జారీ అవుతుంది. ఇప్పటికే ఉన్న పాస్‌పోర్ట్‌లు కూడా కొనసాగుతాయని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం అధికారులు తెలిపారు. కొత్త ఈ–చిప్ పాస్‌పోర్ట్ జారీ తర్వాత ఆటోమేటిక్‌గా పాత పాస్‌పోర్ట్ రద్దవుతుందని చెప్పారు. మరోవైపు దరఖాస్తు దారులు www. passportindia. gov.in ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లాగిన్ లేదా సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో అపాయింట్‌మెంట్ ద్వారా ఈ–పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణ, తత్కాల్‌తో సహా సుమారు 5,000 పాస్‌పోర్ట్ దరఖాస్తులను తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రాసెస్ చేస్తుంది.

# జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ



**వికారాబాద్, మే 16, (ఆకాంక్ష):** వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లాలో వరి ధాన్య సేకరణపై మంత్రి ఆరా తీయగా.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. ఇప్పటికీ 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివరించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు నిర్దిష్టమైన సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్'ను సమర్థించిన అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్

### భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ ఎందుకూ పనికిరావు




**న్యూ ఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఉగ్రవాదాన్ని పోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్ సమర్థించారు. పాక్‌పై భారత్ దాడి, రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్‌లోని ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమన్న సందేశాన్ని దాయాదికి పంపిందన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడేకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జాన్ స్పెన్సర్ మాట్లాడుతూ.. భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ చాలా బలహీనమని అభిప్రాయపడ్డారు. భారత్ సామర్థ్యం ముందు అవి ఎందుకూ పనికిరావన్నారు. 'అటు దాడికి అవసరమైన దూకుడును, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని భారత్ చూపించింది. పాక్ డ్రోన్ దాడులు, హై–స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంతో సహా తనను తాను విజయవంతంగా రక్షించుకోవడంలో భారత్ విజయవంతమైంది. పాక్‌ను ఎప్పుడైనా, ఎక్కడైనా దెబ్బ కొట్టగలమని నిరూపించింది. భారత్‌పై దాడికి చైనా వైమానిక రక్షణ వ్యవస్థను పాక్ ఉపయోగించింది. అవి ఘోరంగా విఫలమయ్యాయి. భారత సామర్థ్యం ముందు అవి నిలువలేకపోయాయి. భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యానికి బ్రహ్మోస్ క్షిపణి నిదర్శనం. చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలను బ్రహ్మోస్ ధ్వంసం చేసేసింది' అంటూ భారత్ సామర్థ్యాన్ని కీర్తించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతిదాడిగా మే 10న భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో భారత్ పాక్ భూభాగంలోని 11 వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులకు భారత్ 'బ్రహ్మోస్' క్షిపణులను వాడింది.

## కంచ గచ్చిబౌలి చెట్ల నరికివేతపై సుప్రీం ఆగ్రహం

### ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం. .. పర్యావరణం తరపున మాట్లాడేవారు ఎవరూ లేరన్న నిర్లక్ష్యంతో, ఎవరేమి మాట్లాడినా మేము పట్టించుకోము అనే రీతిలో నిరంతరం పర్యావరణ విధ్వంసాలకు పాల్పడే వారికి కోర్టు హెచ్చరిక చెంపపెట్టని, కంచగచ్చిబౌలిలో తక్షణమే చెట్లు నాటి పూర్వస్థితిని నెలకొల్పకుంటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు అనేకమంది అధికారులు జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని సుప్రీం చేసిన హెచ్చరికపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. .. పాలక పార్టీలకు, ప్రభుత్వాలకు కేవలం అధికార అవసరంతో కూడిన అభివృద్ధి మంత్రమే ఉండకూడదని, తరాలు సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్న ధ్యాస ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలకైనా పర్యావరణ సుస్థిరత కు పెద్దపీట వేయాలన్న ఆలోచన ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల రాజకీయాలతో పర్యావరణ భావజాలానికి చెల్లుచీటీ కట్టిన ప్రభుత్వాలకు, అధికారులకు సుప్రీం సిజెఐ జస్టిస్ గవాయ్ ఆగ్రహం ఒక హెచ్చరిక అని, దాన్ని ఒక తారక మంత్రం లా తీసుకొని ఇకనైనా పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఏదేమైనా అనేక కీలక సందర్భాల్లో బాధితుల తరపున కోర్టులు ప్రత్యేక చొరవ తీసుకొంటుండటం భారత న్యాయ వ్యవస్థ తన ఔన్నత్యాన్ని నిరంతరం నిలబెట్టుకోవడం అభినందనీయమని రంగయ్య పేర్కొన్నారు. సుప్రీం ధర్మాసనం చొరవకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఈపీ డీసీ )ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామీ ఫొటో బహుకరణ.



**మెదక్ జిల్లా, మే 16, (ఆకాంక్ష):** మెదక్ జిల్లాలోని చిన్న శంకరంపేట మండల కేంద్రంలో శుక్రవారం పద్మశాలీ పట్టణ నాయకులు సిరిగద్దె వజ్రేశ్వర్ కూతురు వివాహం జరిగింది. ఈ శుభకార్యానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పద్మశాలీ ఆరాధ్యదైవం శ్రీమార్కండేయ స్వామీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పద్మశాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ కార్యకార్యక్రమం పరిశీలన.

### జిల్లా జాయింట్ డైరెక్టర్ పి మదన్మోహన్.




**మెదక్ జిల్లా, మే 16,(ఆకాంక్ష):** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్ పి మదన్ మోహన్, మెదక్ జిల్లాలో కేజీబీవీ మెదక్ లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్ పి మదన్మోహన్ ఆకస్మికంగా పరిశీలించారు. మెదక్ జిల్లాలో సమ్మర్ క్యాంప్స్, ఉల్లాస్ కార్యక్రమం, బడిబాట, ఉచిత యూనిఫామ్ లు , పుస్తకాల పంపిణీ తల్లిదండ్రుల సమావేశం మొదలైన అంశములపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధాకిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి ఉన్నారు.

## తాడేపల్లి లో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



**ఘంటసాల, ఆకాంక్ష:** కృష్ణాజిల్లా ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో శ్రీ సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా స్వామివారి ఆలయంలో జల దీపం. క్షీరాభి వాసం. శనై ధూపం. దాన్యాధివాసం. శాంతి హెూమం. పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు రొంపిచర్ల వెంకట శేష సుధాకర్. అర్చక యజ్ఞకులు నల్లూరి దాశరధి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. శుక్రవారం ఉదయం జీవధ్వజ ప్రతిష్టకు భక్తులు పోటెత్తి వచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణంలో గ్రామస్తులు దండమూడి శివ నాగేశ్వరరావు. సురపనేని వెంకట్రావు మైనేని మధుసూదన్ రావు. సూరపనేని సుధాకర్ రావు. లింగినేని రోహిత్తు పుష్మి దంపతులుకళ్యాణంలో పాల్గొనగా గ్రామ గ్రామస్తులు శ్రీరామమూర్తి సూరపనేని ప్రసాదు వీరభద్రరావు మావ కోటేశ్వరరావుతో పాటు సుదూర ప్రాంతాల నుంచి మహిళలు. గ్రామస్తులు పలువురు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సూరపనేని సుబ్రమణ్యం. బుల్లెమ్మల సురపనేని సాంబశివరావు సౌజన్యంతో సూరపనేని రామ్ తాత సురపనేనిరాజేష్ .సూరపనేని నెహ్రూలు సురపనేని శ్రీనివాసరావు. సురపనేనిసురేంద్ర లఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించరు.



## పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలకు కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

### ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు పరీక్షలు నిర్వహణ



**విజయవాడ, ఆకాంక్ష:** జిల్లాలో పదవతరగతి ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ ఎం లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 6149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు మే, 19వ తేదీ నుండి 24 వతేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలలో 1677 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటుచేయాలని, వేసవిని దృష్టిలో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పదవతరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 59 మంది, చీఫ్ సూపరింటెండెంట్ లను, 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు 300 మంది ఇన్విజిలేటర్లను నియమించమన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. ఆర్ టి సి అధికారులు పరీక్షల సమయాలకు అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు సిసి కెమేరాల నిఘాలో ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ ఎం లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఈఓ యు వి సుబ్బారావు, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**మంథని (ఆకాంక్ష న్యూస్) :** మంథని మండలం నాగెపెల్లి గ్రామంలో బొమ్మ శ్రీనివాస్ కు చెందిన పాడి ఆవు విద్యుత్ ఘాతంతో మృతిచెందింది. శుక్రవారం ఉదయం మేతకు వెళ్లి ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ కు తగులడంతో ఆవు అక్కడికక్కడె మృతి చెందినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందడంతో పాడి రైతుకు సుమారు రూ. 70 వేల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి బాదితున్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై మంత్రి హరీశ్‌రావు,కేటీఆర్ భేటీ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే.. మాజీ మంత్రి హరీశ్‌రావుతో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమావేశం అయ్యారు. హరీశ్ నివాసానికి వెళ్లి అనారోగ్యంతో ఉన్న హరీశ్ తండ్రి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత తాజా రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై ఇద్దరు సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపారు. ఇటీవలే సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న వార్తలను హరీశ్‌రావు ఖండించిన విషయం తెలిసిందే. అధినేత కేసీఆర్ ఏదీ చెప్తే ఓ కార్యకర్తగా దాన్ని పాటిస్తానని ఆయన అన్నారు. ఒకవేళ కేటీఆర్ కు పార్టీ అధ్యక్షుడి పదవి ఇచ్చిన స్వాగతిస్తానని పేర్కొన్నారు. తనపై కుట్రలు చేస్తున్నారని, సమయం వచ్చినప్పుడు బయటపెడతానని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కెటిఆర్ హరీశ్‌ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

## హెచ్ టి యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్ గా డాక్టర్ కాకుమాను లూర్ధు జ్యోతి



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : హెూప్ థియాజికల్ యూనివర్సిటీ టాటా మని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కాకుమాను లూర్ధు జ్యోతి హెచ్ టి యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్ గా నియామితులైనారు. ఈ మేరకు హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో ఎక్స్ మినిస్టర్ సముద్రాల వేణుగోపాల చారి, ఐఏఎస్ రిటైర్డ్ డాక్టర్ రెవిరెన్స్ చంద్రవదన, ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ జాయింట్ స్టేట్స్ ఆఫ్ ఏపీ, వి. సంజయ్ నాయుడు, రిటైర్డ్ జడ్జి మధుసూదన్ , హెచ్ టి యు చైర్మన్ డేవిడ్, హెచ్ టి యు నేషనల్ డైరెక్టర్ డి. పాండు ప్రేమ్ కుమార్ చేతులు మీదుగా డైరెక్టర్ ఆఫ్ హెచ్ టి యు స్టేట్ ఆఫ్ తెలంగాణ పోస్టు ను అందుకున్నారు. తనపై గల నమ్మక తో తనకు ఈ పోస్ట్ ను ఇచ్చి నందులకు సర్వదా కృతజ్ఞురాలిగా ఉంటూ పోస్ట్ న్యాయం చేయటానికి కృషి చేస్తానన్నారు.మీ అందరి సహకారం మీరు నాకు తోడుండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

## చర్లపల్లి - విశాఖపట్నం మధ్య రెండు ప్రత్యేక రైళ్ళు



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. చర్లపల్లి %-% విశాఖపట్నం మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. మే 17న మధ్యాహ్నం 2 గంటలకు చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు(07441) రైలు బయల్దేరనుంది. మే 18న రాత్రి 11 గంటలకు విశాఖపట్నం నుంచి చర్లపల్లికి(07442) రైలు బయల్దేరనుంది. ఈ ప్రత్యేక రైళ్లలో 3ఏసీ, 3ఏసీ(ఎకానమీ) క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.

## ఎన్ ఎఫ్ సి దగ్గర బ్రిడ్జ్ విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణ కు కూడా చర్యలు చేపట్టాలి



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఒకవైపున మెట్రో రైల్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో ఇండియన్ రైల్వేస్ ద్వారా హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల ను కలుపుతూ నడుస్తున్న ఎం ఎం టి ఎస్ ను పౌరులు సద్వినియోగం చేసుకునే విధంగా రైల్వే అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని ఈరోజు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్ కుమార్ జైన్ ని కలిసిన సందర్భంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సూచించారు ఎన్ ఎఫ్ సి దగ్గర బ్రిడ్జ్ విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణ కు కూడా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు , చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు కొరకు జిహెచ్ఎంసి ,ఆర్టిసి, ఐ డి సి ,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కూడా విజ్ఞప్తి చేశారు, ఇతర సంబంధిత రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు

## క్యాన్సర్ రోగికి వెస్సో సహాయం



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : హైదరాబాదు, నేరేడుమెట్, వినాయక నగర్ నివాసి, వడ్రంగి వృత్తిలో ఉన్న మారోజు సోమరాజు (52) గత ఆరు నెలలుగా అడ్వాన్స్డ్ లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ, హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారుగా ఐదు లక్షల రూపాయల వరకు చికిత్స నిమిత్తం ఖర్చు చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం సహకరించని కారణంగా కీమో చికిత్స నిలిపివేసి, ఆయుర్వేద వైద్య%శీ%తో కోలుకునే ప్రయత్నం చేస్తున్నారు. అనారోగ్యం కారణంగా చేస్తున్న వృత్తికి దూరమై నెలసరి ఆదాయాన్ని కోల్పోయారు. సోమరాజు పరిస్థితిని తెలుసుకున్న స్థానిక నాయకులు అతని వైద్యానికి ఆర్థిక సహాయం అందించ వలసినదిగా వెస్సో ట్రస్ట్ ను కోరారు. ఈరోజు గౌరవ దాతల సహకారంతో జరిగిన ఒక సేవా కార్యక్రమంలో 41,000/-ల రూపాయల చెక్కు ను ఆర్థిక సహాయంగా వెస్సో ట్రస్ట్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మరియు మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు తో పాటు స్థానిక నాయకులు బంగారు మల్లేష్ ఆచారి, భాషపల్లి రమేష్ చారి, అనంతోజు శ్రవణ్ కుమార్, గోపాల్ ముదిరాజ్, బద్దం పరశురాం రెడ్డి, మారోజు సుకుమార్ తదితర ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూఆదాయం లేక, వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సోమరాజు గారికి సహాయం చేసిన గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నాలుగు ఆర్‌ఓబీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి

### ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్...

ఏలూరు, మే 16, ఆకాంక్ష: ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నాలుగు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా వాసులకు శుభవార్త చెప్పారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. రైల్వే కి సంబంధించిన సమస్యలపై ఢిల్లీలో నిరంతరం తాను పర్యవేక్షిస్తున్నానని, ఫలితంగా మొదటి విడతగా నాలుగు ఆర్ఓబిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల, కొల్లేరు పర్యాటక కేంద్రానికి రాకపోకలు సాగించడానికి వీలుగా, జాతీయ రహదారిపై వాహనాల రద్దీని నియంత్రించడానికి వీలుగా భీమడోలు వద్ద, అప్‌ల్యాండ్ నుండి డెల్టాకు రాకపోకల అవకాశం కల్పించడానికి



స్థానిక ప్రజల కోరిక మేరకు కైకరం వద్ద, అప్‌ల్యాండ్ నుండి జి.కొత్తపల్లి మీదుగా నరసాపురం సముద్ర తీరానికి అనుసంధానించే చేబ్రోలు వద్ద, నల్లజెర్ల నుండి జాతీయ రహదారికి లింక్ రోడ్లను కలుపుతూ హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి వెళ్లే మార్గంలో ఉంగుటూరు వద్ద ఒకటి చొప్పున మొత్తం నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించగా, తాజాగా అనుమతి లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వే సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అడిగిన వెంటనే తక్షణం స్పందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఆరేడు నెలల్లో ఆర్ఓబిల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.ప్రస్తుతం మంజూరైన నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడదని, తద్వారా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. వీటిని నిర్మాణం పూర్తయితే రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నుంచి వాహనదారులకు, ప్రజలకు వెసులుబాటు లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మరిన్ని ఆర్ఓబిల నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.

# డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి. అధ్వారం.లో ఘనంగా తనకల్లు లో జాతీయ డెంగ్యూ దినోత్సవం

### పాల్గొన్న డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ మహబూబ్ బాషా.....

తనకల్లు,ఆకాంక్ష: శుక్రవారం తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తనకల్లు సి హెచ్ సి లో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తనకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు భాస్కర్ నాయక్, మరియు షణ్ముఖ ప్రియా అలాగే తనకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రం లోని వైద్య ఆరోగ్య సిబ్బంది కొక్కంటి వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం కి కదిరి మలేరియా సబ్ యూనిట్ నుండి సూపర్వైజర్ మహబూబ్ బాషా పాల్గొనడం జరిగింది. డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్టి అనే దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని ,డెంగ్యూ వ్యాధి చాలా భయంకరమైన వ్యాధి అని, తెలియచేయడం జరిగింది . ఈ డెంగ్యూ జ్వరం మూడు రకాలు గా మనిషి ని ఇబ్బందులకు గురిచేస్తోంది. డెంగ్యూ జ్వరము, డెంగ్యూ హేమారేజ్,డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని .డెంగ్యూ దోమలు ఇంటి చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో పెరుగుతాయని ,పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని, దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరం వస్తుందని, కాబట్టి ప్రజలు మూడు రకాలైన సి లు ఉపయోగించి చెక్ అంటే పరిశీలించడం, క్లీన్ అంటే శుభ్రపరచటం, క్లోజ్ అంటే



మూత పెట్టడం ,అనే నినాదంతో ఈ సంవత్సరం డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.తనకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు భాస్కర్ నాయక్ షణ్ముఖప్రియ, కొక్కంటి డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ మహబూబ్ బాషా,పిహెచ్చి సూపర్వైజర్లు సూర్యనారాయణ రెడ్డి, సావిత్రమ్మ ,హెల్త్ అసిస్టెంట్ జి . ముసల్ రెడ్డి ,ఏఎన్ఎంలు అనురాధ, సఫియా ,ఉమాదేవి, హసీనా ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

### ఉచిత దంత వైద్య శిబిరంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు. స్వాతి

(శ్రీకాకుళం -ఆకాంక్ష) గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ గారి 42వ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనగా 16 మే ఉదయం 9 .30 గంటలకు శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ ధరీ కొత్తపేట గ్రామంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు. శంకర్ సతీమణి శ్రీకాకుళం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమము శ్రీకాకుళం జిల్లా జూనియర్ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ దుంగ శ్రీధర్, శ్రీకాకుళం పట్టణ జూనియర్ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అధ్యక్షులు స్టేట్ వైడ్ కన్వీనర్ బుర్రి మదు ఆధ్వర్యంలో త%శీ%గి సత్యన్నారాయణ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లీనిక్ డాక్టర్ తఓగి సౌజన్య పర్యవేక్షణలో పేద ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు చేసి



ఉచితముగా మందులు పంపినీ చెయ్యడం జరిగినది. శ్రీకాకుళం నియోజిక వర్గ మహిళా అధ్యక్షురాలు గొండు. స్వాతి, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ గారికి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ జూనియర్ %ఎవతీఋఖుతీ% ఈ మధ్య నటించిన దేవర సినిమా చాలా బాగుందని, ఆయన ఇంకా ఎన్నో మంచి సినిమాలు నటిస్తూ ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. దుంగ శ్రీధర్, మధు మాట్లాడుతూ మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భముగా జిల్లాలో నాలుగు రోజులు పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామానికి చెందిన స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి అభిమానులు గంగు మల్లేసు, గెంజి రామారావు, తంగి చంద్రరావులను గోండు స్వాతికి దుస్సాలువాలతో సంతరించారు. ఈ కార్యక్రమానికి కొత్త పేట తెలుగుదేశం పార్టీ నాయకులు గంగు నాగేశ్వరరావు , గంగు పెద్ద రమణ, జి .వాసు, గంగు రాజు, శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యకులు పి.గోవిందరావు, పి .శ్రీనివాసరావు, బొట్ట కామరాజు, విజయ్, శ్రీనివాస కార్తిక్, లక్ష్మణ్ రెడ్డి, బాస్కర్, ఇంటి.శంకర్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుంగ శ్రీధర్, స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్, అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ , శ్రీకాకుళం బుర్రి మధు, అధ్యక్షులు ,శ్రీకాకుళం పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్, అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ స్టేట్ వైడ్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.



*చీపురుపల్లి నియోజకవర్గం, గుర్ల మండలం, జమ్ముపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమ్ము బంగారు నాయుడు మాస్టారు గారు., అమరావతి రాజధాని నిర్మాణం కోసం, చీపురుపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళావెంకట రావు గారి చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కి 70 వేల రూపాయలు., చెక్కును అందించడం జరిగింది.. ఈ సందర్బంగా గౌరవ శ్రీ కిమిడి కళావెంకట రావు గారి ద్వారా బంగారు నాయుడు మాస్టర్ గారికి చంద్రబాబు నాయుడు గారు ధన్యవాదములు తెలియజేశారు..*

